


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట








## రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం
# తీసుకురావాలి

- -జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు--2026
- -రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం
- -డ్రంక్ అండ్ డ్రైవ్ అరైవ్ అండ్ లైవ్' నినాదంతో అవగాహన ర్యాలీ
- -నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ జనవరి 21**
**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ, ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న జాతీయ రహదారి భద్రతమాసోత్సవాలు--2026ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ పాటిల్ సంయుక్తంగా పోలీస్ హెడ్?క్వార్టర్స్?లో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 'డ్రంక్ అండ్ డ్రైవ్ -- అరైవ్ అండ్ లైవ్' అనే నినాదంతో విద్యార్థులు, పోలీస్ సిబ్బంది కలిసి భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పోలీస్ హెడ్?క్వార్టర్స్ నుంచి ప్రారంభమై అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. ర్యాలీ సందర్భంగా రోడ్డు భద్రతా నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్యపరిచారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, దేశంలో ప్రతి గంటకు సగటున 55 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని సర్వేలు వెల్లడిస్తున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్?ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, ర్యాష్ డ్రైవింగ్ వంటి నిర్లక్ష్య చర్యల వల్ల ప్రమాదాలు ఎక్కువవుతున్నాయని పేర్కొన్నారు.


-మిగతా 2లో..


## 220 కేవీ సబ్ స్టేషన్ ఏర్పాటుకు మంత్రి వాకిటి శ్రీహరి
# స్థల పరిశీలన

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,**
**జనవరి 21 (ప్రజా జ్యోతి):**

మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలో 70 కోట్లతో 220 కేవీ సబ్ స్టేషన్ ఎర్పాటుకు బుధవారం మంత్రి వాకిటి శ్రీహరి స్థలాన్ని పరిశీలించారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణం హైవేకు ఆనుకుని ఉండటం, భవిష్యత్తులో మరింతగా అభివృద్ధి అయ్యే అవకాశం ఉండడం వల్ల ఇప్పటికీ 150 పడకల ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు, కోర్టు లాంటివి అందుబాటులో రావడం, భవిష్యత్తులో మరిన్ని కీలక కార్యాలయాలు సైతం మఖ్తల్ కు వచ్చే అవకాశం ఉండటంతో ముందస్తుగా కరెంట్ కష్టాలు ఉండరాదనే ముందు చూపుతో 220 కేవీ సబ్ స్టేషన్ కోసం 70 కోట్ల రూపాయల నిధులను మంత్రి వాకిటి శ్రీహరి కేటాయించారని, అతి త్వరలో పనులు ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో తాసిల్దార్ సతీష్ కుమార్,మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్, ఇంజనీర్ నాగ శివ అధికారులతో పాటు కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రతలో ప్రతి ఒక్కరూ
# భాగస్వాములే

- నిబంధనల పాటనతోనే ప్రమాదాల నివారణ
- రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపులో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



## ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు
# పాటించాలి

- -జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్
- -రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ సాధ్యం.
- మద్యం సేవించి వివాహనాలు నడపరాదు
- మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదు



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి**
**జనవరి 21( ప్రజా జ్యోతి)**

రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే ముఖ్య లక్ష్యంతో రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా "ూతీతీఱజవ ూశ్రీఱజవ' కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని అందులో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ద్వారా ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి ూతీతీఱజవ ూశ్రీఱజవ కార్యక్రమంలో భాగంగా 10 రోజులపాటు విస్తృతంగా వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అవి గ్రామస్థాయిలో ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులకు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు క్విజ్ పోటీలు, బ్లాక్ స్పాట్స్ వద్ద రోడ్డు ప్రమాద బాధితులు, వారి కుటుంబాలతో అవగాహన, పట్టణాలలో, కాలనీలలో, చీ+ూం తో పెద్ద మొత్తం లో అవగాహన కల్పించడం


-మిగతా 2లో..

### రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం

# తీసుకురావాలి

రోడ్డు ప్రమాదాలు మరణాలకు ప్రధాన కారణంగా మారాయని, ముఖ్యంగా యువకులే ఎక్కువగా బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ డ్రైవర్లు సీట్ బెల్ట్ కట్టుకోవాలని సూచించారు.ప్రమాదాలు రోజువారీ జీవితంలో సాధారణంగామారిపోతున్నాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రమాదానికి గురైన వారికి తక్షణ వైద్యసేవలు అందించడం వైద్యశాఖ బాధ్యత అని గుర్తు చేస్తూ, సామాజిక స్పృహతో కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడిపితే ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు.ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, ఆరోగ్యం ఎంత ముఖ్యమో డ్రైవింగ్?లో జాగ్రత్త కూడా అంతే ముఖ్యమని అన్నారు. మద్యం సేవించకుండా, ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని ప్రజలకు సూచించారు.ఒక చిన్న నిర్లక్ష్యం వల్ల ప్రమాదం జరిగితే కుటుంబాలు వీధిన పడే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని యువతను కోరారు. నియమాలు ఉల్లంఘించేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేస్తూ, డ్రంక్ అండ్ డ్రైవ్ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమని అన్నారు. యువత అవగాహన పెంచుకొని సమాజంలో మార్పుకు దోహదపడాలని కోరారు.

సోషల్ మీడియా శక్తివంతమైన మాధ్యమమని దానిని మంచికి ఉపయోగిస్తూ రోడ్డు భద్రత, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా యువత సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టి సమాజంలో మార్పుకు దోహదపడాలని కోరారు. ఈ తరహా కార్యక్రమాలు ప్రమాదాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ పాటిల్ మాట్లాడుతూ,౹ నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కేవలం తమకే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. ప్రమాదాల వల్ల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితులుఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఆటోలు, ప్రైవేటు వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకుండా అవగాహన కల్పించాలని సూచించారు. వాహన లైసెన్సులు జారీ చేసే సమయంలో డ్రైవింగ్ నైపుణ్యాన్ని తప్పనిసరిగా పరిశీలించాలని రవాణాశాఖ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ విద్యార్థులు ప్రదర్శించిన నాటకం ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాధితుల ప్రాణరక్షణపై అందరినీ ఆలోచింపజేసింది. అలాగే ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులు హెల్మెట్ ప్రాముఖ్యతపై ప్రదర్శించిన నాటకం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ సందర్భంగా సాంస్కృతిక శాఖ కళాకారులు రోడ్డు భద్రతపై పాటలు పాడి ప్రేక్షకులను అలరించారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు, డీటీఓ బాలు, డీఎస్పీ శ్రీనివాస్, డీఎంహెఓ రవి నాయక్, పోలీస్ అధికారులు, వివిధ కళాశాలల విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అహంకార ధోరణి ప్రదర్శిస్తున్న ప్రిన్సిపల్ రాధిక!

### అధికారుల అండతోనేనా ఈ నిరంకుశ వైఖరి..?

జడ్చర్ల, జనవరి 21, ప్రజా జ్యోతి

జడ్చర్ల పట్టణంలోని గుబ్బ లక్ష్మమ్మ మెమోరియల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చోటుచేసుకున్న చెట్ల నరికివేత ఘటన ఇప్పుడు కేవలం పర్యావరణ విధ్వంసానికి పరిమితం కాకుండా, అధికార అహంకారానికి, పరిపాలనా వైఫల్యానికి నిదర్శనంగా మారుతోంది. "ఈ సామ్రాజ్యం నాదే ఇక్కడ ఎవరి మాటలు చెల్లవు" అన్నట్లుగా ప్రవర్తిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ రాధిక తీరుపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండు దశాబ్దాలకు పైగా వయసున్న ఆరు చెట్లకు మాత్రమే అనుమతి తీసుకున్నట్టు చెబుతూ, అనుమతికి మించి మొత్తం 12 చెట్లను నరికివేయడంతో కళాశాల ప్రాంగణం అక్షరాలా ఎడారిలా మారిపోయింది. విద్యార్థినులకు నీడనిచ్చిన పచ్చని చెట్లను నిర్దాక్షిణ్యంగా తొలగించడం ద్వారా భవిష్యత్ తరాలపై ప్రభావం చూపే నేరానికి పాల్పడ్డారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఈ వ్యవహారంపై వివరాలు తెలుసుకునేందుకు స్థానిక మీడియా ప్రతినిధులు, స్థానిక కౌన్సిలర్ హరి చైతన్య గౌడ్ కళాశాలకు వెళ్లగా, ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచేలా ప్రిన్సిపల్ రాధిక గేట్లు తెరవకుండా, లోపలికి అనుమతించకుండా చాలాసేపు నిరాకరించడం మరింత దుమారం రేపింది. ప్రజా ప్రతినిధులనే అడ్డుకుంటూ, మీడియా ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా తప్పించుకోవడం వెనుక ఏముంది అన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఇదిలా ఉండగా, బుధవారం మధ్యాహ్నం అనంతరం డీఐఈఓ అధికారి కౌసర్ జహన్ ఈ విషయంపై ఆరా తీసి "నీకు




నేనున్నాను" అంటూ ప్రిన్సిపల్ రాధికకు భరోసా ఇచ్చినట్లు గుసగుసలు వినిపించడం, అధికార అండదండలతోనే ఈ అహంకార ధోరణి కొనసాగుతోందా అనే ప్రశ్నలకు తావిస్తోంది.మరోవైపు జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ అధికారి లక్ష్మీకాంతరావు, రేంజర్ రాజేందర్ రెడ్డి లను ప్రజా జ్యోతి విలేఖరి వివరణ కోరగా, ప్రిన్సిపల్ రాధిక దరఖాస్తు చేసిన పత్రాలు, ప్రభుత్వానికి చెల్లించిన రుసుము రసీదులు చూపించడం తప్ప, చెట్లు నరికేందుకు అధికారికంగా అనుమతి ఇచ్చిన ఉత్తర్వులు, ఆ అనుమతి ఇచ్చిన అధికారి పేరు, హోదా వంటి కీలక అంశాలను ఏ ఒక్కరు కూడా స్పష్టంగా చూపించలేకపోయారు. ఈ ప్రక్రియలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని, నిబంధనలను తుంగలో తొక్కి చెట్ల నరికివేత జరిగిందన్న అనుమానాలను బలపరుస్తోంది. ప్రభుత్వ ఆస్తిగా ఉన్న కళాశాల ప్రాంగణాన్ని వ్యక్తిగత ఆస్తిలా భావిస్తూ, నిబంధనలకు అతీతంగా నిర్ణయాలు తీసుకోవడం, ప్రశ్నించిన వారిపై నిరంకుశంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతమని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ఈ చెట్ల నరికివేత వెనుక ఉన్న పూర్తి నిజానిజాలను వెలికితీసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోతే, రేపు మరిన్ని ప్రభుత్వ సంస్థల్లో ఇదే తరహా అహంకార పాలన కొనసాగుతుందన్న భయం వ్యక్తమవుతోంది. అకారణంగా తమను ఇష్టం వచ్చినట్లు తిడుతూ మానసికక్షోభకు గురి చేస్తున్న ప్రిన్సిపల్ పై జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేపట్టి ఆమెపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థినిలు మీడియాతో ఆరోపణలు చేశారు.

### రోడ్డు భద్రతలో ప్రతి ఒక్కరూ

# భాగస్వాములే

మహబూబ్‌నగర్, జనవరి 21 ( ప్రజా జ్యోతి బ్యూరో ) రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి స్పష్టం చేశారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మహబూబ్?నగర్ ఆర్టీసీ డిపోలో నిర్వహించిన నెలరోజుల అవగాహన కార్యక్రమాల ముగింపు సభకు ఆయన బుధవారం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ మాసోత్సవాలు ఘనంగా ముగిశాయని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్?, సీటుబెల్ట్? వినియోగం, అతివేగం నివారణ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం ప్రమాదాలకు ప్రధాన కారణమవుతుందని హెచ్చరించారు. ఈ నిబంధనలను కచ్చితంగా పాటిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు.

ఈ సందర్భంగా ప్రమాద రహితంగా సేవలందించిన 36 మంది ఆర్టీసీ డ్రైవర్లను జిల్లా కలెక్టర్ సన్మానించారు. అలాగే పిల్లలకు రోడ్డు భద్రత అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. నెలరోజుల పాటు రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీస్?, ఆర్టీసీ అధికారులు కలిసి నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు ప్రశంసనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ర్యాలీలు, శిక్షణ కార్యక్రమాలు, ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై మంచి అవగాహన కలిగిందని తెలిపారు. మాసోత్సవాల్లో చురుకుగా పాల్గొని సేవలందించిన వారికి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ ముగింపు కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రత్నం, జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుష్రో షా ఖాన్, ఆర్టీవో రఘు కుమార్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సంతోష్ కుమార్, రవాణా శాఖ అధికారులు, పోలీస్ సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు

# పాటించాలి

జరుగుతుంది అని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక సెల్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని త్వరలో విడుదల చేస్తామని ఎస్పీ తెలిపారు.

ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, హెల్మెట్ మరియు సీటుబెల్ట్ ధరించకపోవడం, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడమేనని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించినప్పుడే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు, యువత రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకొని బాధ్యతాయుత పౌరులుగా మెలగాలని సూచించారు.

జిల్లాలో నేషనల్ హైవే 81 కిలోమీటర్లు ఉన్నాయని, స్టేట్ హైవే 38 కిలోమీటర్లు ఉన్నాయని, ఇతర రహదారులు 411 కిలోమీటర్లు ఉన్నాయని అందులో జిల్లా వ్యాప్తంగా 04 బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందని అవి 1)పెద్ద చింతకుంట (గ్రామ శివారులో,2) దండు ఎక్స్ రోడ్ వద్ద, 3) నాచారం శివారులో,04) ధన్వాడ మండల శివారులో గుర్తించి అక్కడ ప్రత్యేక బ్యారికెట్స్, సైన్ బోర్డ్స్, స్పీడ్ బ్రేకర్లు తదితర ప్రత్యేక చర్యలు చేపట్టి సంబంధిత అధికారులతో కలిసి రోడ్డు ప్రమాదాలు నివారణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు 2024 లో 106 మంది చనిపోగా, 2025 లో 99 మంది చనిపోయారు. క్రమంగా రోడ్డు ప్రమాదాలు నివారించడం జరుగుతుందని ఈ సంవత్సరం ఇంకా తగ్గించడం కోసం ప్రజలు ాతీతీఅజవ ాశ్రీఅజవ కార్యక్రమం ద్వారా మరియు ఏడాది పొడవును ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు, తనిఖీలు మరింత ముమ్మరం చేస్తామని తెలిపారు. పోలీసులతో పాటు ఇతర ప్రభుత్వ శాఖలు, వాహనదారులు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తేనే రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నియంత్రించవచ్చని అన్నారు.

ఈ ప్రెస్ మీట్?లో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, వాదీ ఎస్సై నరేష్ మరియు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్పైని కలిసిన రాయికోడ్ ఉపసర్పంచ్

**నర్వ జనవరి 21 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండలం రాయికోడ్ గ్రామ ఉపసర్పంచ్ గా ఎన్నికైన మ్యాతరి గోపాల్ బుధవారం సాయంత్రం నర్వ ఎస్సై పబ్బతి రమేష్ ను మర్యాద పూర్వకం గా కలిశారు. ఈ సంధర్భంగా ఎస్సై కి స్వీట్ ను అందించారు.ప్రభుత్వము ఈనెల 13 నుండి 26 వరకు నిర్వహిస్తున్న అరైవ్ – అలైవ్ కార్యక్రమం లో బాగంగా రాయికోడ్ గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని ఎస్సై దృష్టికి తీసుకు రావడంతో ఎస్సై స్పందించి రాయి కోడ్ లో కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తామన్నారు. ఎస్సై నీ కలిసిన వారిలో నారా వెంకటేష్, మల్లన్ కోటి శంకర్,నౌసు వెంకటయ్య, పింజారి ఖాసీం తదితరులు ఉన్నారు.



## జెపిఎన్ సి మహబూబ్‌నగర్‌లో ఎన్‌టీఏ జేఈఈ (మెయిన్) పరీక్షలు

మహబూబ్‌నగర్, జనవరి 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )

జాతీయ పరీక్షల సంస్థ (ఎన్?టీఏ) నిర్వహించే జేఈఈ (మెయిన్) పరీక్షలకు మహబూబ్?నగర్?లోని జయప్రకాశ్ నారాయణ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (యూజీసీ ఆటానమస్) పరీక్షా కేంద్రంగా వ్యవహరించనుంది. ఈ పరీక్షలు జనవరి 21 నుంచి 24 వరకు, అలాగే జనవరి 28, 2026న నిర్వహించనున్నట్లు కాలేజ్ యాజమాన్యం తెలిపింది.ప్రతి రోజు రెండు షిఫ్టులలో పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు షిఫ్ట్--1, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు షిఫ్ట్--2 నిర్వహిస్తారు. ప్రతి షిఫ్ట్?కు 180 మంది చొప్పున రోజుకు మొత్తం 360 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. మొత్తం మీద ఈ కేంద్రంలో 1,800 మంది అభ్యర్థులు జేఈఈ (మెయిన్) పరీక్షకు హాజరవుతారని అధికారులు వెల్లడించారు. ఎన్?టీఏ మార్గదర్శకాల ప్రకారం పరీక్షలు సజావుగా, భద్రంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని జయప్రకాశ్ నారాయణ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ చైర్మన్ కె.ఎస్. రవి కుమార్ తెలిపారు.

# విద్యార్థుల భద్రతతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించాలి

## -ఆర్.జే.డి ఎం.సోమిరెడ్డి





**నాగర్ కర్నూల్: జనవరి 21ప్రజా జ్యోతి**

జిల్లాలో పదో తరగతిలో మంచి ఫలితాలను సాధించడంతో పాటు విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేసేలా సెక్టోరియల్ అధికారులు,మండలవిద్యాధికారులు పర్యవేక్షణ చేయాలని,అలాగేపాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రాంతీయ విద్యాశాఖ సంచాలకులు ఆర్ జే డి ఎం.సోమిరెడ్డి అన్నారు.బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని సందర్శించి జిల్లావిద్యాధికారి రమేష్‌కుమార్‌తో కలిసి విద్యాశాఖ సెక్టోరియలధికారులతో సమావేశమై విద్యాశాఖపరిధిలో చేపట్టిన పలు అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రభుత్వపాఠశాలలను నిరంతరం తనిఖీలు నిర్వహించి విద్యాభివృద్ధికి కృషి చేసి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందేలా పర్యవేక్షణ అధికారులు శ్రద్ధ వహించి ప్రత్యేకంగా పాఠశాలల అభివృద్ధితో పాటు విద్యాప్రమాణాలు పెంచేలాశ్రద్ధ వహించాలన్నారు.పీ.ఎం శ్రీ నిధులను 100% వినియోగించిన పెద్ద కొత్తపల్లి కేజీబీవీ ప్రత్యేకాధి-కారి సన్మానించారు.జిల్లాలో పీఎం శ్రీ పాఠశాలల్లో 100% నిధులు వినియోగించి పాఠశాల అభివృద్ధికోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని,విద్యార్థులకు చదువుతోపాటు ఆరోగ్యం,క్రీడలు,యోగా వంటి ఆరోగ్యకరమైన అంశాలపై శ్రద్ధ సారించాలన్నారు.ఈ సమావేశంలో సమగ్ర శిక్ష గణాంక అధికారి మధుసూదన్ రెడ్డి,సెక్టోరియల్ అధికారులు షర్ఫుద్దీన్,నూరుద్దీన్,వెంకటయ్య,శోభారాణి,కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్,సుజాత, వెంకటేశ్వర్ల శెట్టి తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులవిద్యా బోధన, ప్రమానాలపై సమగ్ర సర్వే

## నోడల్ ఆఫీసర్ సురేష్.





**మునిపల్లి, జనవరి 21(ప్రజాజ్యోతి)**

:ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలల్లో విద్యార్థులకువిద్యా బోధన,పాఠశాలల్లో ఉన్న మౌలిక సదుపాయాలు,విద్యార్థుల తరగతుల వారి విద్యార్జన తదితర అంశాలపై సర్వే జరుపుతున్నట్లు డిస్ట్రిక్ట్ ప్యానల్ ఇన్స్పెక్టర్ టీమ్ నోడల్ ఆఫీసర్ సురేష్ తెలిపారు.బుధవారం రోజున మునిపల్లి మండలములో నీ పెద్ద చెల్మడ ,తాటిపల్లి,గ్రామము లో గల ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలను ఇన్స్పెక్షన్ చేశారు.ఈ సందర్భంగా, సురేష్ , మెంబర్ వల్లభ్ జ్యోషి మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో నీ సదాశివ పేట,మునిపల్లి,ఝరాసంగం, రాయి కోడ్,మండలాల్లో డిసెంబర్ 1వ, తేదీ నుండి మార్చి,15 వ , తేదీ వరకు 100 స్కూళ్లను ఇన్స్పెక్షన్ చేస్తామని వివరించారు.పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులు,పాఠశాలల్లో విద్యార్థుల హాజరు,ఉపాధ్యాయుల విద్యాబోధన,ప్రమాణాలు తదితర అంశాలపై సర్వే జరుపుతున్నట్లు పేర్కొన్నారు.పాఠశాలలో నీ విద్యార్థులకు తరగతుల వారి గా చదవటం,రాయటం పదాలను ,వాక్యాలను గుర్తించటం లాంటి వాటిని విద్యార్థులతో పరిశీలించారు.పాఠశాలలో జరిపిన సర్వే విషయాలను జిల్లా అధికారుల కు రిపోర్టు నివేదించి,భవిషత్తు కార్యక్రమ నిర్వహణ,నిర్ణయాలను తీసుకునేందుకు ఉపకరిస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు కిష్టయ్య,

# ప్రైవేటు పాఠశాల యాజమాన్యం మంత్రికి వినతి

**కొల్లాపూర్ జనవరి 21 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మంత్రి క్యాంపు కార్యాలయంలోఇంటర్మీడియట్ పేపర్ వాల్యుయేషన్ క్యాంపును నాగర్ కర్నూలు జిల్లాకు ఇవ్వాలని, మంత్రి జూపల్లి కృష్ణారావుకి వినతి పత్రాన్ని అందజేసిన ప్రైవేట్ కళాశాలల యజమాన్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సురగౌని శ్రీనివాస్ గౌడ్. రాబోయే ఇంటర్ మీడియట్ పబ్లిక్ పరీక్షలో పేపర్ వాల్యూయే షన్ క్యాంపు మహబూబ్నగర్ ఇవ్వడం వల్ల దూరవార ప్రాంతాల నుండి లెక్చరర్లు పేపర్ వాల్యుయేషన్ కు వెళ్లడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కాబట్టి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో పెద్ద జిల్లా అయిన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో క్యాంపులు ఏర్పాటు చేయడం వల్ల జిల్లాలోని అధ్యాపకులు అందరికీ వాల్యూయేషన్కు రాకపోకలు సులువుగా వాతావరణంలో ప్రశాంతంగా పేపర్లు దిద్దడానికి అనుకూలంగా ఉంటుందని మంత్రికి విన్నపించుకున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని ఇంటర్ అధికారులను ఆదేశించాలని వినతిపత్రంలో మంత్రి జూపల్లి కృష్ణారావుకు ప్రైవేటు పాఠశాల యాజమాన్యం అధ్యాపకులు సమర్పించుకున్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ లెక్చరర్ల సంఘం నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రెటరీ రవికుమార్ అధ్యాపకులు దశరథం శ్రీనివాసరావు కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల ప్రవేశ దరఖాస్తులకు ఆహ్వానం

## గడువు 25 వరకు పొడగింపు

### -ఐజ ప్రిన్సిపల్ రామాంజనేయులు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 21:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గురుకులాల దరఖాస్తు ప్రవేశా ఆహ్వానానికి ఈనెల 25వ తేదీ వరకు తొడగిస్తున్నట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఐజ ప్రిన్సిపాల్ కె. రామాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు.ఇటీ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# కిష్టాపూర్ పాఠశాలలో కర్తవ్యబోధ్ దివస్ కార్యక్రమం



**ధన్వాడ జనవరి 21 (ప్రజా జ్యోతి)**

ధన్వాడ మండల పరిధిలోని కిష్టాపూర్ ఉన్నత పాఠశాలలో వివేకానంద నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కర్తవ్యబోధ్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్ రామచందర్ మాట్లాడుతూ విద్యార్థులు స్వామి వివేకానంద నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితాలను ఆదర్శంగా తీసుకొని క్రమశిక్షణ కర్తవ్యనిష్ఠతో ముందుకు సాగాలని సూచించారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా సమర్థంగా ఎదుర్కొనేందుకు మహానుభావుల జీవితం మార్గదర్శకంగా ఉండాలని తెలిపారుకార్యక్రమంలో పాఠశాల తపస్ నాయకులు ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# విద్యార్థులు రెగ్యులర్ గా పాఠశాలకు వచ్చేలా తల్లి దండ్రులు.శ్రద్ధ వహించాలి

## ప్రధానోపాధ్యాయురాలు పి.సంతోషి కుమారి

**మునిపల్లి జనవరి 21 (ప్రజాజ్యోతి):**

ప్రతి రోజు విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యేలా తల్లి దండ్రులు తగిన శ్రద్ధ తీసుకోవాలని పెద్దచెల్మెడ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.సంతోషి కుమారి.పిలుపునిచ్చారు. బుధవారం రోజున ప్రజాజ్యోతి పాఠశాలను సందర్శించగా వారు మాట్లాడుతూ,పాఠశాలలో 6 వ,తరగతి నుంచి 10వ, తరగతి వరకు 45 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు.ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయురాలితో కలిపి 8 మంది ఉన్నట్లు తెలిపారు.10 వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ తో ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తున్నామని వివరించారు.మార్చి,ఏప్రిల్ నెలలో జరిగే వార్షిక పరీక్షలు దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు రావాలని, శ్రద్ధగా చదువుకో వాలని,అన్ని తరగతుల విద్యార్థులు ,తల్లి దండ్రులు,ప్రజా ప్రతినిధులు,శ్రద్ధావహించాలని కోరారు.విద్యార్థులు విద్యార్థి దశలోనే భాగ కస్టపడి చదివితేనే ఉద్యోగాలు సా ధించేందుకు అవకాశముంటుందని,మంచి భవిషత్తు ఉంటుందని ఆకాంక్షించారు.






# ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి





**కొల్లాపూర్ జనవరి 21 ప్రజా జ్యోతి**

ప్రతిరోజు ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతుండడం ప్రస్తుతం సర్వసాధారణమైందని ఈ పరిస్థితుల్లో మార్పు రావాలంటే ప్రతి ఒక్కరూ రహదారి భద్రతపై అవగాహనతో ముందుకెళ్లాలన్నారు. పెంట్లవెల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి పాత బస్టాండ్ గాంధీ విగ్రహాలకు వివిధ పాఠశాలల విద్యార్థు తో ర్యాలీగా బయలుదేరిన పోలీస్ శాఖ సిబ్బంది, మద్యం సేవించి సెల్ ఫోన్లు మాట్లాడుతూ వాహనాలు నడపడం వంటి కారణాలతో ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు ఇలా జరగకుండా ఉండాలంటే సంబంధిత రవాణా శాఖ ట్రాఫిక్ పోలీస్ అధికారులు కఠినంగా వ్యవహరించాలని అప్పుడే ప్రతి ఒక్కరూ రహదారి నియమాలను పాటిస్తారన్నారు. కొన్ని దేశాల్లో రహదారి భద్రతపై ప్రజలకు మంచి అవగాహన ఉందని మన వద్ద కూడా ప్రమాదాల నివారణకు ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలను పాటించాలి వాహనాలు నడిపేటప్పుడు మద్యము సేవించి వాహనాలను నడప రాదు దానివల్ల మీ కుటుంబాలు రోడ్డున పాలుకావడం జరుగుతుంది కాబట్టి పోలీసు వారు ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటుచేసి అవగాహన తీసుకొచ్చి అని పేర్కొన్నారు.

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస? రామన్ గౌడ్ ప్రజలకు సూచనలు, గ్రామాలలో ప్రజలకు బాధ్యతాయుతమైన ప్రవర్తనతో నే రహదారి ప్రమాదాలను నివారించవచ్చని రోడ్డు భద్రత ప్రతి కుటుంబానికి సంబంధించిన విషయమని పేర్కొన్నారు ఇంటి యజమాని పిల్లలు జీవిత భాగస్వామి అనుకోని ప్రమాదాలతో మృతి చెందితే ఆయా కుటుంబాలు అనుభవించే ఆర్థిక మానసిక వేదనను పూడ్చడం చాలా కష్టమన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖలో పనిచేసే ఉద్యోగులు ద్విచక్ర వాహనంపై వచ్చేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే నిబంధన ఉండాలన్నారు ద్విచక్ర వాహనంపై మహిళలను చిన్నారులను ఎక్కించుకునీ నడిపేటప్పుడు వారిని గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చే విషయంపై జాగ్రత్తలు పాటించాల్సి ఉందన్నారు. ప్రమాదాల బారిన పడిన క్షతగాత్రులకు సరైన సమయంలో చికిత్స అందించడం వైద్య శాఖ అధికారుల బాధ్యత అని గుర్తు చేశారు విద్యాశాఖ అధికారులు కూడా పాఠశాల బస్సులు సరైన కండిషన్ లో ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని ఫలితంగా విద్యార్థులను సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేర్చవచ్చన్నారు ఆటోలు ఇతర ప్రైవేటు వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకుండా రవాణా శాఖ ఇతర అధికారులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా పౌరులకు డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చేటప్పుడు వారికి ఆ వాహనాలను సరిగ్గా నడపడం వస్తుందో లేదో పరిశీలించాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహతో తమ కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని వాహనాలను నడపడం వలన ప్రమాదాలను చాలావరకు తగ్గించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు యువకులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనను పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి

## సమావేశంలో ఎస్సై పబ్బతి రమేష్

**నర్వ జనవరి 21 ప్రజా జ్యోతి**

వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనను పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని నర్వ ఎస్సై పబ్బతి రమేష్ అన్నారు, బుధవారం సాయంత్రం నర్వ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలిపారు, రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన. అరివ్వు అలివ్ రోడ్డు భద్రత, 2026, వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ కార్యక్రమాన్ని ఈనెల 13 నుండి 25 వరకు మండలంలోని ఆయా గ్రామాలలో నర్వ పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతం అవుతున్న సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర హరివ్ అలివ్ క్యాంపెయిన్ -- నర్వ పోలీసులు రోడ్ మ్యాప్ మరియు రోజు వారి పురోగతి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రోడ్ సేఫ్టీ క్యాంపెయిన్?ను నర్వ పోలీసులు సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రజల ప్రాణాలను కాపాడటమే ఈ క్యాంపెయిన్ ప్రధాన లక్ష్యం.

ఈ క్యాంపెయిన్?లో భాగంగా నర్వ పోలీసులు స్పష్టమైన రోడ్ మ్యాప్?ను రూపొందించి, రోజు వారీగా చర్యలు చేపడుతున్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక వేగం, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలపై కఠినంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.



అలాగే విద్యార్థులు, డ్రైవర్లు మరియు సాధారణ ప్రజల కోసం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, ట్రాఫిక్ నిబంధనల పాటింపుపై ప్రజలను చైతన్యపరుస్తున్నారు. ఇందులో భాగంగా

మొదటి రోజు: గ్రామాలలో రోడ్డు భద్రత గురించి అవగాహన కార్యక్రమాలు..

రెండవ రోజు2026 రోడ్డు భద్రతా ప్రచారాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి, ప్రభుత్వ శాఖలకు ప్రాధాన్యత ఇవ్వడం.

మూడవ రోజు: వివిధ పాఠశాలల్లో కాలేజీల్లో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ వ్యాసా రూప పోటీలు మరియు క్విజ్ నిర్వహించడమైనది.నాలుగవ రోజు: రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను గుర్తించి వాటి గురించి ప్రజల్లో అవగాహన కల్పించడమైన దని తెలిపారు

ఐదవ రోజు: ప్రమాదకర ప్రాంతాలలో మద్యం తాగి వాహనాలు నడపకుండా ప్రచారం చేయడమైనదిరో రోజు: రోడ్డు భద్రతపై మీడియా/ప్రెస్ ద్వారా అవగాహన చేయడం జరిగింది.

## పెరమాళ్ళ బుడ్డమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సర్పంచ్ ఉడతల భాస్కర్

**చిన్నంబావి జనవరి 21 (ప్రజాజ్యోతి):**

చిన్నంబావి మండల కేంద్రంలో పెద్ద దగడ గ్రామానికి చెందిన నవ తెలంగాణ రిపోర్టర్ పెరమాళ్ళ తిరుపతి మాతృమూర్తి పెరమాళ్ళ బుడ్డమ్మ మృతి చెందిన వార్త తెలుసుకొని పెద్ద దగడ గ్రామ సర్పంచ్ ఉడుతల భాస్కర్ పరమళ్ళ బుడ్డమ్మ, పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

నవ తెలంగాణ రిపోర్టర్ పరమళ్ళ తిరుపతి పరామర్శించి మనోధైర్యం తెలియజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉడతల భాస్కర్, మాజీ ఎంపిటిసి పుష్పావతి, వెంకటేష్, మేకల నరేష్, తదితరులు పాల్గొన్నారు



## రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగం గా కొల్లాపూర్లో విద్యార్థుల ర్యాలీ




**కొల్లాపూర్ జనవరి 21 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ ఆర్డిఓ కార్యాలయం నుండి ర్యాలీగా వివిధ పాఠశాలల విద్యార్థులు విద్యార్థినీలురోడ్డు భద్రత వారోత్సవాల సందర్భం గా కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో పోలీసు రెవెన్యూ వివిధ శాఖల ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు బుధవారం రోజు కొల్లాపూర్ పట్టణం లో ర్యాలీ నిర్వహించారు. మద్యపానం వద్దు నాన్న.అన్న. హెల్మెట్లు ధరించండి అన్నల్లారా అంటూ విద్యార్థులు విద్యార్థులు నినాదాలు చేస్తూ తమ తల్లిదండ్రులకు ప్రజలకు జాగ్రత్తలను వివరిస్తూ కొల్లాపూర్ పట్టణం లో ప్లే కార్డులతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కొల్లాపూర్ ఆర్డిఓ బన్సీలాల్, కొల్లాపూర్ పోలీస్ సిఐ మహేష్, ఎస్సై సురేష్ ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగిరెడ్డి ఎస? బండారి సురేష్ వివిధ పాఠశాలల.ఉపాధ్యాయులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు .

## తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ధర్నా




**సదాశివపేట జనవరి 21(ప్రజాజ్యోతి):-**

. గత ఏడేళ్ల నుంచి సిద్దాపూర్ కాలనీ సర్వేనెంబర్ 260 లో పొజిషన్లో ఉన్న నిరుపేదలందరికీ పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు ఈరోజు ధర్నా నిర్వహించడం జరిగింది. దర్న అనంతరం తహసిల్దార్ బాల్ రాజ్ గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. అనంతరం. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం తాజుద్దీన్ మాట్లాడుతూ గత ఏడేండ్ల క్రితం పూరి గుడిసెలు వేసుకొని చలికి ఎండకు వానకు నానుకుంటూ అక్కడ నివసిస్తున్న పేదవారికి పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరీ చేయాలని గతంలో అనేక దఫాలుగా అర్జీలు పెట్టుకున్నప్పటికీ పట్టాలు మంజూరీ కాలేదు ఇదిగో అదిగో అంటూ ఏడు సంవత్సరాల కాలం గడసి నప్పటికీ గత ప్రభుత్వాశీ పేదలను పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ ప్రజా ప్రభుత్వంలోనైనా అర్హులైన పేదవారికి పొజిషన్. పట్టాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ డిమాండ్ చేస్తుశీది ఇక ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షఫీ
సాదిక్ అలీ వెంకట్ ఎం డి ముస్తఫా పూలమ్మ దేవి బాయ్ బి పాషా సిపిఐ మునిపల్లి మండల కార్యదర్శి ఎం గంగమ్మ .రాజమణి. యాకూబ్ అలీ .శివలీల తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి పదివేల రూపాయల విరాళం

**నర్వ జనవరి 21 ప్రజా జ్యోతి**

నర్వ మండల కేంద్రంలో ఎరుకలి బలరాం ఇంటి నిర్మాణం కోసం అడిగిన తక్షణమే ఉదార స్వభావం తో ఆ పేద కుటుంబం గూడు నిర్మాణం కోసమని బుధవారం నర్వలోని దండు అయ్యప్ప సగృహం వద్ద పదివేల రూపాయలు ఎరుకలి బలరాం కు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో దండు అజయ్ ఉప సర్పంచ్ పెద్ద మారెప్ప, పెద్దింటి ఆంజనేయులు బుజ్జన్న, చిన్న అయ్యన్న, కావలి కృష్ణయ్య పాల్గొన్నారు



# ఆంజనేయ స్వామి దేవాలయంలో మెరుగైన వసతులు కల్పిస్తాం

## : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, జనవరి 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్?నగర్ నగర మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా, ముడా నిధులు రూ.20 లక్షలతో ఆంజనేయ స్వామి దేవాలయం (రైల్వే స్టేషన్ సమీపం) వద్ద నూతనంగా నిర్మించిన మల్టీ పర్పస్ షెడ్?ను మహబూబ్?నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఆంజనేయ స్వామి దేవాలయంలో భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నూతనంగా నిర్మించిన మల్టీ పర్పస్ షెడ్ వల్ల దేవాలయంలో జరిగే పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. మహబూబ్?నగర్ అభివృద్ధిలో భాగంగా ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుమారు రూ.1400 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ పనుల ద్వారా మౌలిక వసతులు, ప్రజా సదుపాయాలు, విద్య, ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు.ప్రజల సహకారం, ఆశీస్సులు ఎల్లప్పుడూ తనకు అండగా ఉంటే, మరింత నిబద్ధతతో, నిజాయితీగా ప్రజలకు సేవ చేసే అవకాశం లభిస్తుందని చెప్పారు. హైదరాబాద్, వరంగల్ తర్వాత మహబూబ్?నగర్?ను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దడమే తన సంకల్పమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అంతకుముందు ఆయన ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ స్వప్న, నాయకులు సిజే బెనహార్, ఐఎన్?టీయూసీ రాములు యాదవ్, ప్రవీణ్ కుమార్, దాసరి సామ్యెల్, రాజు, శ్యాం, శ్రీను, సతీష్, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా తనిఖీ బృందం



**మునిపల్లి జనవరి 21 (ప్రజాజ్యోతి):-**
పాఠశాల ల విద్యా విషయక మరియు పరిపాలన పరంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల ప్రకారం డిసెంబర్ నెల నుండి పాఠశాల ల తనిఖీ చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా తేది 21/01/2026 నాడు మునిపల్లి మండలం నందు పెద్ద చెల్మెడ మరియు తాటి పల్లి పాఠశాలలు సందర్శించి పాఠశాల భౌతిక అవసరాలు విద్యార్థుల మౌళిక భాష గణిత సామర్థ్యాలు , మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు ను పరిశీలించారు. పరిశీలించిన అధికారులలో జిల్లా నోడల్ అధికారి ఎ. సురేష్ గారు, బృంద సభ్యులు ఎ. వల్లభ్ జోషి పరిశీలించారు. ఇందులో పాఠశాల ల ఉపాధ్యాయులు కిష్టయ్య, ఉమారాణి, విజయ నిర్మల , పెద్ద చెల్మెడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సంతోష కుమారి గారు పాల్గొన్నారు.

# విజేయుడిపై దూషణలు హేయం.. మల్లురవిని వెంటనే సస్పెండ్ చేయాలి

## - కాంగ్రెస్ ఎంపీ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ మాజీ జెడ్పీటీసీ శశిరేఖబాలు మండిపాటు



మహబూబ్‌నగర్, జనవరి 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )
అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ దూషించిన కాంగ్రెస్ ఎంపీ మల్లురవిని తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని బీఆర్ఎస్ నాయకురాలు, మాజీ జెడ్పీటీసి శశిరేఖబాలు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో హుందాతనం అవసరమని, అయితే మల్లురవి వ్యాఖ్యలు రాజకీయ సంస్కృతిని దిగజార్చేలా ఉన్నాయని ఆమె తీవ్రంగా విమర్శించారు.ప్రజాప్రతినిధిగా ఉండి బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం కాంగ్రెస్ పార్టీ అసలు స్వరూపాన్ని బయటపెడుతోందని శశిరేఖబాలు వ్యాఖ్యానించారు. అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే విజేయుడిపై వ్యక్తిగత దూషణలు చేయడం వెనుక రాజకీయ అసహనం, అభివృద్ధిని చూసి ఓర్చుకోలేని మనస్తత్వమే కారణమని ఆరోపించారు.ఇలాంటి వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధిష్టానం స్పందించకపోతే అవి సమర్థించినట్లే అవుతుందని ఆమె హెచ్చరించారు. పార్టీ క్రమశిక్షణ పేరుతో చిన్న నాయకులపై చర్యలు తీసుకునే కాంగ్రెస్, ఎంపీ స్థాయి నేతల విషయంలో మౌనం పాటించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. అలంపూర్ ప్రజలు మల్లురవి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నారని, ప్రజా సమస్యలపై మాట్లాడే ధైర్యం లేక వ్యక్తిగత విమర్శలకు దిగడం దురదృష్టకరమని శశిరేఖబాలు అన్నారు.బీఆర్ఎస్ పార్టీ తరఫున ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ, మల్లురవి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, లేదంటే కాంగ్రెస్ పార్టీ కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# రోడ్లపై నిర్లక్ష్యం సహించబోం నియమాలు పాటించాల్సిందే



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.**
రోడ్లపై నియమ నీబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని ఎస్ ఐ కే రాణి అన్నారు మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణంలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రజాప్రతినిధులకు ప్రజలకు వాహనదారులకు బుధవారం రోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని వాహనాలకు సంబంధించిన పత్రాలను ఇన్సూరెన్స్ కాపీలు ఉంచుకోవాలని 18 సంవత్సరాలు నిండని మైనర్లకు మోటార్ సైకిల్ ఇచ్చి నడిపిస్తే యజమానులపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడపరాదు అని వారు అన్నారు.ప్రతి ఒక్కరూ రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని కోరారు ఈ కార్యక్రమంలో బొల్లారం సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, ఏఎస? వెంకటరెడ్డి,పోలీస్ సిబ్బంది, వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ భారతదేశ వైజ్ఞానిక ప్రదర్శనకు పేట ఉపాధ్యాయులు..



**210 నూతన ఆవిష్కరణలు పరిశీలించిన ఉపాధ్యాయులు**

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జనవరి 21 (ప్రజా జ్యోతి)**
విషయ పరిజ్ఞానం విస్తృత పర్చుకోవడం తో పాటు విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణ ఆలోచనలు పెంపోశీదించే నిమిత్తం నారాయణ పేట జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు ఆదేశాల మేరకు ఎంపిక చేసిన ఉపాధ్యాయ బృందం దక్షిణ భారతదేశ వైజ్ఞానిక ప్రదర్శనను బుధవారం సందర్శించి నట్లు జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్ తెలిపారు. ఈ మేరకు సంగారెడ్డి జిల్లా కొల్లూర్ లోగల గాడియం పాఠశాలలో జరుగుతున్న వైజ్ఞానిక ప్రదర్శన ను వారు తిలకించారు. జీవశాస్ర విభాగంనుండి ఉపాధ్యాయులు వార్ల మల్లేశం, సంతోష్, అనిల్ నాయక్, భౌతిక శాస్త్ర విభాగం నుండి రామ్మోహన్, తిరుపతి నాయక్, సంజీవరెడ్డి,గణిత శాస్త్ర విభాగం నుండి భాను, ఫజుల్ రెహమాన్ విజయ్ పాల్గొన్నారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి,కర్ణాటక, తో కలిపి మొత్తం ఆరు రాష్ట్రాల నుండి ఎంపికైన 210 నూతన ఆవిష్కరణలను వారు ఈ సందర్భంగా తిలకించారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసిన మరో 40 స్టాల్స్ లో ఏర్పాటుచేసిన పలు అంశాలను పరిశీలించారు.





# రోడ్డు భద్రత వారోత్సవాల్లో సూచనలను పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 21 (ప్రజా జ్యోతి): నెల రోజులపాటు రోడ్ ట్రాన్స్పోర్ట్ అండ్ సివిల్ పోలీస్ వాళ్ళు నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా అధికారులు చేసిన సూచనలను ప్రతి వాహన దారుడు పాటిస్తే ప్రమాదాల నుండి తప్పించుకోగల్గుతామని సిఐ రామ్ లాల్ అన్నారు. బుధవారం సాయంత్రం మఖ్తల్ పోలీస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వాహనదారుల పాదాచారుల ప్రజల యోగక్షేమాలు భద్రతపై తమ ప్రత్యేక దృష్టి ఉంటుందని ప్రజల మేలుకోసమే పోలీస్ డిపార్ట్మెంట్ పనిచేస్తుందని అందులో భాగంగా జనవరి నుంచి నెల చివరి వరకు రోడ్డు భద్రత భరోత్సవాలను దీనినే ప్రజలకు అవగాహన కలిగించడానికి అన్న సృహ ప్రతి ఒక్కరికి రావాలని రామ్ లాల్ అన్నారు. ఎస్సై లు బాగ్యలక్ష్మి రెడ్డి,రమాదేవి సిబ్బంది పాల్గొన్నారు.

